జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి  మంగళవారం 9 జూన్ 2026  సంపుటి : 14  సంచిక : 279  పేజీలు : 8  వెల : 1/-  RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

# వార్డు సభలతో ప్రజల వద్దకే పాలన

కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీ

మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన

కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్

హాజరైన ఎంఈఓ వెంకట్రాంరెడ్డి, వైద్యాధికారి దీప్తి



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, జూన్ 08 (ప్రజా జ్యోతి)**

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పాలమాకుల గ్రామ సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులలో నిర్వహించిన గ్రామ సభలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్క పేదవారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నేరుగా అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నారన్నారు. గ్రామాలలో మౌలిక వత్తులు సిసి రోడ్లు వీధి దీపాలు తాగునీటి సమస్య లేకుండా ఇప్పటికప్పుడు అధికారులు ప్రవక్తగా ఉండాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గ్రామాల్లో గ్రామాల్లో ప్రజా సమస్యల పరితపిన పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పాలమాకుల గ్రామ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్, ఎంపీఓ రమేష్ గౌడ్, సిఐ నరేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలపై ఈడీ పంకజకు వినతిపత్రం ఇచ్చిన తుంగతుర్తి రవి





**ఉప్పల్, జూన్ 8 ( ప్రజా జ్యోతి ):**

ధరణి కాలనీ మల్లికార్జున నగర్ కాలనీ తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఉప్పల్ జోన్ హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ ఎస్ బి ఈడీ పంకజ కు వినతి మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి ధరణి కాలనీలో నూతన నీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని,అదేవిధంగా, 10వ డివిజన్ పీర్జాదిగూడ మల్లికార్జున నగర్‌లో రోడ్డు నెం.01 నుండి రోడ్డు నెం.06 వరకు ప్రస్తుతం ఉన్న 90 మి.మీ. హెచ్‌డిపిఈ పైప్‌లైన్‌కు అనుసంధానంగా 150 మి.మీ. డి.ఐ. వాటర్ సప్లై పైప్‌లైన్ ఏర్పాటు చేసి అవసరమైన జంక్షన్లు కల్పించాలని కోరుతూ ఉప్పల్ జోన్ ఎవీఔూాదీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ కు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ధరణి కాలనీ సభ్యులు మల్లికార్జున నగర్ వాసులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ధరణి కాలనీలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ నీటి పైప్‌లైన్ వ్యవస్థ అందుబాటులో లేకపోగా, మరికొన్ని ప్రాంతాల్లో పైప్‌లైన్ ఉన్నప్పటికీ సరిపడా తాగునీటి సరఫరా జరగడం లేదని తెలిపారు. దీంతో కాలనీవాసులు నిత్యం తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు, అలాగే ధరణి కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం తో మున్సిపల్ అధికారిలకు తెలిపటం తో వారు కూడా కాలనీ లో సమస్య ఉన్న చోట పరిశీలించటం జరిగింది. ధరణి కాలనీలో నూతన పైప్‌లైన్ ఏర్పాటు, తాగునీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచే చర్యలు, అలాగే మల్లికార్జున నగర్‌లో ప్రతిపాదిత పైప్‌లైన్ పనులను త్వరితగతిన మంజూరు చేసి అమలు చేయాలని తుంగతుర్తి రవి కోరారు. ఈ వినతిపై స్పందించిన ఈడీ పంకజ సంబంధిత ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జంగా చారి,అంజిరెడ్డి,చింతం చంద్రశేఖర్ ధరణి కాలనీ ప్రెసిడెంట్,భీమిడి శ్రీనివాసరెడ్డి జనరల్ సెక్రెటరీ, గోపిరెడ్డి కృష్ణారెడ్డి వైస్ ప్రెసిడెంట్,సామ తిరుమలరెడ్డి,మంచాల ప్రకాష్ కారుపోతుల శేఖర్,లింగాల శ్రీనివాస్ గౌడ్,శంకరా చారి సతీష్ శ్రీనివాస్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు





# మందుల బస్తీ చౌరస్తాలో పగిలిన నీటి పైప్‌లైన్‌కు తక్షణ పరిష్కారం

స్థానికుల సమస్యపై స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్

**బోయిన్ పల్లి, జూన్ 8.(ప్రజా జ్యోతి):**

మందుల బస్తీ చౌరస్తాలో నీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ వెంటనే ఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముద్దం నర్సింహ యాదవ్ విజ్ఞప్తికి స్పందించిన అధికారులు తక్షణమే మరమ్మత్తు పనులను ప్రారంభించారు. సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకున్న వాటర్ వర్క్స్ అధికారులకు ముద్దం నర్సింహ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేసిన ముద్దం నర్సింహ యాదవ్‌కు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజల అవగాహన కోసం గ్రామ సభలు - రైతు రిజిస్ట్రీ తప్పనిసరి





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 8 (ప్రజా జ్యోతి):** ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు, పట్టణాల్లో వార్డు సభలను నిర్వహిస్తున్నదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ సమావేశాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం వికారాబాద్ మండలం బురాన్‌పూర్ గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, ఆరోగ్యం, పర్యావరణం, తాగునీటి సంరక్షణ, ఓటరు జాబితా సవరణ వంటి అంశాలపై అధికారులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో జిల్లా ప్రత్యేక గుర్తింపు సాధించిందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని, ఎల్ నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం ఉండే అవకాశం ఉన్నందున తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన పంటలనే సాగు చేయాలని, నాణ్యమైన విత్తనాలను ఉపయోగించాలని హితవు పలికారు. నకిలీ విత్తనాలు విక్రయించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, తద్వారా ప్రభుత్వ సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు సులభంగా పొందవచ్చని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణలో తడి, పొడి, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలని గ్రామపంచాయతీలకు సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం జూన్ 25 నుంచి ప్రారంభమవుతుందని, బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీపీఓ జయసుధ, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ వినయ్ కుమార్ తదితర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులకు పంటల మార్పిడితోనే అధిక లాభాలు

-వర్షాధారపు పంటలకే అధిక ప్రాధాన్యత నివ్వాలి
-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సదస్సు సక్సెస్
-రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి గ్రామ సర్పంచ్ అమృతమ్మ
-తాండూర్ మండల వ్యవసాయ అధికారి కొమురయ్య



తాండూరు జూన్ 8 ప్రజా జ్యోతి :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రోజు మండలంలోని చెనిగేస్ పూర్ సర్పంచ్ ప్రవీణ్ కుమార్,నారాయణపూర్ సర్పంచ్ అమృతమ్మ,గోనూర్ సర్పంచ్ మేఘమాల,వీర్శెటిపల్లి సర్పంచ్ లక్ష్మి,ఉద్దండాపూర్ సర్పంచ్ శివరాజ్ , జిన్గుర్తి సర్పంచ్ శరణ్,సంకిరెడ్డి పల్లి చరణ్ సింగ్,సంగెం కలాన్ సర్పంచ్ మీనాక్షి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశాలలో ఎంపీడీవో విశ్వప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కొమురయ్య లతో పాటు పలు శాఖల అధికారులు ప్రజలకు రైతులకు పలు సూచనలు చేశారు. అందులో భాగంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు తప్పనిసరిగా పంటల మార్పిడి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అంతే కాకుండా ప్రస్తుతం వర్షాధారపు పంటలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. అదేవిధంగా గ్రామంలో పారిశుధ్యపు వ్యవస్థపై అందరూ కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాకాలంలో అధికారుల సూచనలను పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి అన్నారు. అదేవిధంగా విద్యుత్తు సమస్యలు తలెత్తితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని సూచించారు. అంతేకాకుండా ప్రస్తుతం నిర్మాణం దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖ నిబంధనల ప్రకారం విడతల వారీగా బిల్లులు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# దేశం కోసం ఎంపిక అయిన ఆర్మీ జవాన్లకు ఘన సన్మానం

ఆనాటి తెలంగాణ ఉద్యమకారుడు కొడంగంటి వెంకటేష్



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 08: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ లింగంపల్లి గ్రామానికి చెందిన భారత సైన్యంలో ఎంపికైన యువకులకు తెలంగాణ ఉద్యమకారుడు కొడగంటి వెంకటేష్ ఘనంగా సన్మానించారు.
లింగన్నపల్లి గ్రామానికి చెందిన యువకులు ఘనంగా వల్లెపు సంజీవ మరియు వడ్డె శ్రీకాంత్ భారతదేశ అత్యున్నత సేవా సంస్థ అయిన భారత సైన్యం (ఇండియన్ ఆర్మీ) లో ఎంపిక కావడం మన గ్రామానికే కాకుండా మొత్తం ప్రాంతానికి గర్వకారణం.కఠోర శ్రమ,అచంచలమైన పట్టుదల,క్రమశిక్షణ,దేశభక్తి వంటి విలువలను ఆచరిస్తూ వారు ఈ అరుదైన విజయాన్ని సాధించడం అభినందనీయం.వారి విజయం గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచి,ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరణగా ప్రతి ఒక యువత మారలి.భారత సైన్యం అనేది దేశ సార్వభౌమత్వాన్ని,భద్రతను కాపాడే గొప్ప సంస్థ.సరిహద్దుల్లో శత్రువుల నుండి దేశాన్ని రక్షించడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాలు,వరదలు,భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తుంది.దేశ సేవను అత్యున్నత ధర్మంగా భావించి విధులు నిర్వర్తించే సైనికులు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకులు.అలాంటి మహోన్నత సంస్థలో మన గ్రామ యువకులు ఎంపిక కావడం మనందరికీ గర్వించదగిన విషయం.వల్లెపు సంజీవ మరియు వడ్డె శ్రీకాంత్‌లను ఘనంగా కొడగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో సన్మానించుకున్నాము.నేటి యువత మొబైల్ ఫోన్లు,సామాజిక మాధ్యమాల ప్రభావంలో కాలాన్ని వృథా చేయకుండా,సంజీవ్ మరియు శ్రీకాంత్‌లను ఆదర్శంగా తీసుకొని విద్య, క్రీడలు,శారీరక దారుఢ్యం మరియు క్రమశిక్షణపై దృష్టి పెట్టాలి.దేశ సేవ పట్ల ఆసక్తి పెంపొందించుకొని సైన్యం,నౌకాదళం,వైమానిక దళం,పోలీస్ మరియు ఇతర రక్షణ రంగాలలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.దేశ సేవ కోసం సైన్యంలో అడుగుపెడుతున్న వీరు తమ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కుటుంబ సభ్యులకు,గ్రామానికి, జిల్లాకు,రాష్ట్రానికి మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.వారి సేవా ప్రస్థానం విజయవంతంగా సాగాలని,మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కొడగంటి వెంకటేష్, రవి,కృష్ణయ్య,శ్రీనివాస్, సంజీవ,రూప్ల మరియు నవ యుగ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఒగ్గు కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి

వయస్సు పైబడిన కళాకారులకు రూ 6వేల పెన్షన్ ఇవ్వాలి
మదాసి కురువలకు తహసిల్దార్ ద్వారా ఎస్సి సర్టిఫికెట్ ఇవ్వాలి
తెరాస అధ్యక్షురాలిని కలిసిన మదాసి కురువ సంఘం ప్రతినిధి నాగులపల్లి నరసింహం



**తాండూరు జూన్ 8 ప్రజా జ్యోతి :-** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో శ్రమించిన ఒగ్గు కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని మదాసి కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగులపల్లి నరసింహం తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను కలిసి విన్నవించారు. సోమవారం రోజు తెలంగాణ జాగృతి కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ 57 ఉప కులాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా కుల సమస్యల గురించి తెలుసుకొని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్రంలోని మాదాసి మదారి కురుమల కుల ధ్రువీకరణ సర్టిఫికెట్. లను ఆర్డిఓ స్థాయిలో కాకుండా తహసిల్దార్ స్థాయి అధికారి ద్వారానే పొందేటట్లు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్య ఉద్యోగాలు,సంక్షేమ పథకాల్లో ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒగ్గు కథ జానపద కళాకారులకు సారథిలో అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు, యాభై సంవత్సరాలు దాటిన కళాకారులకు రూ 6000 పెన్షన్, ఇన్సూరెన్స్, ఐడెంటి కార్డులు ఇస్తామని చెప్పిన తెలంగాణ ముఖ్యమంత్రి అధికారం వచ్చినాక మమ్మల్ని మర్చిపోయారని విమర్శించారు. సానుకూలంగా స్పందించిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే (టిఆర్ఎస్) తెలంగాణ రక్షణ సేన గ్రామీణ ప్రాంత ప్రజలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ 57 ఉపకులాల అధ్యక్షులలో రాజలింగం మాదాసి మదారి కురువ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డి రంగన్న, ప్రధాన కార్యదర్శి పి అశోక్, మాదాసు కురువ ఒగ్గుకథ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు. కే.కే. నరసింహం,మాదాసి కురువ నాయకుడు తిమ్మప్ప, మాదాసి కురువ సంఘం సమన్వయకర్త తదితరులు ఉన్నారు.

# బూరుగుపల్లి గ్రామంలో మమత హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంపు

ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి




**మోమిన్పేట్ జూన్ 8 (ప్రజా జ్యోతి)** మోమిన్ పెట్ మేజర్ న్యూస్ జూన్ (8)ప్రజలు అనారోగ్యంతో బాధపడకుండా ఉండడానికి నగరంలోని బాచుపల్లి మమత హాస్పిటల్ ఉచిత క్యాంప్ మోమిన్ పేట్ మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సందర్భంగా పేద ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆలోచనతో సోమవారం గ్రామ సర్పంచ్ పట్లోళ్లవరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలందరికీ నగరంలోని బాచుపల్లి మమత హాస్పిటల్ ఉన్నటువంటి వైద్య అధికారులచే మాట్లాడి గ్రామంలో ఉన్నటువంటి పేద ప్రజలందరికీ వైద్య శిబిరాన్ని అందించి వారికి కావలసినటువంటి వైద్యాన్ని అందించి సేవలు చేయాలని వారు కోరినారు గ్రామ సర్పంచ్ కోరిక మేరకు బాచుపల్లి మమత హాస్పిటల్ డాక్టర్ రాకేష్ బిందుప్రియ అనంతరావు స్రవంతిఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించి బూరుగుపల్లి గ్రామంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు ఇంజక్షన్ల తొ చికిత్స నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల ప్రభువార్డ్ సభ్యులు ఫీల్డ్ అసిస్టెంట్ నాగేందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా



గ్రామ సభలో సర్పంచ్ అనూష బాయి

**బషీరాబాద్ జున్ 08 ప్రజా జ్యోతి** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని మంతన్ గౌడ్ తాండ గ్రామ సర్పంచ్ అనూష బాయ్ అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ తండాల సోమవారం నిర్వహించారు ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్న అని తెలిపారు గ్రామంలో తాగునీరు, పరిశుద్ధ రహదారులు, విద్యుత్, విద్య వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో ఎంతో అవసరమని అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తామని తెలిపారు గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను అవసరాలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ గోపాల్, అధికారులు, ఉప సర్పంచ్ లక్ష్మి బాయి ,కానిస్టేబుల్ నర్సింలు, వార్డ్ మెంబర్స్, గ్రామ మహిళలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ దీపక్ తివారీ హెచ్చరిక




**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 8(ప్రజా జ్యోతి):** రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయించే డీలర్లు పూర్తిగా పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ స్పష్టం చేశారు. వానకాలం సీజన్ నేపథ్యంలో ఎరువులు, విత్తనాల విక్రయాల నియంత్రణపై సంబంధిత డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సూచించారు. ఎవరైనా డీలర్లు అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, నిషేధిత విత్తనాలు లేదా బ్లాక్ మార్కెట్‌లో విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, అవకతవకలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా ఎరువులు, విత్తనాలు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి సాగును ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో, అలాంటి రైతులకు రూ.500 బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కనీసం 50 శాతం సన్న రకం వరి సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని డీలర్లు, అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం మన అందరి బాధ్యత అని ఆమె అన్నారు. నకిలీ ఎరువులు, విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని, తప్పిదాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. వెంకటాచారి, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు పూర్తి గుర్తింపు ఇవ్వాలి - కే. శ్రీనివాస్



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 8(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాలను పణంగా పెట్టి పోరాటం చేసిన నిజమైన ఉద్యమకారులకు సరైన గుర్తింపు, గౌరవం తో పాటు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ (తెలంగాణ ఐకాస) రంగారెడ్డి (పశ్చిమ) జిల్లా చైర్మన్ కే. శ్రీనివాస్ కోరారు. తెలంగాణ ఉద్యమకారుల అధికారిక గుర్తింపు కమిటీ సభ్యుడు, ఎమ్మెల్సీ ఆచార్య కోదండరామ్‌ను ఆయన ఇటీవల కలిసి ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారు, గాయపడిన వారు, జైలుకు వెళ్లిన వారు, పోలీస్, రైల్వే కేసులు నమోదై కోర్టుల చుట్టూ తిరిగిన వారు మాత్రమే కాకుండా, ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాలలో ఉద్యమకారులకు ఇచ్చిన గుర్తింపు విధానాలను అధ్యయనం చేసి, తెలంగాణలో కూడా అదే విధంగా ఫలాలు అందించాలన్నారు. దీనికి స్పందించిన ఆచార్య కోదండరామ్, రాష్ట్ర నిర్మాణం నుంచి సాధన వరకు కృషి చేసిన ప్రతి ఉద్యమకారుని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఫలాలు అందించే ప్రక్రియను ప్రభుత్వం పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు సిహెచ్. విట్టల్, దేవీప్రసాద్, కత్తి వెంకట స్వామి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పులిగారి చంద్రశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు


– రోగులకు పండ్ల పంపిణీ



వికారాబాద్ ప్రతినిధి, జూన్ 8(ప్రజా జ్యోతి): తెలంగాణ ఉద్యమకారుడు, వికాస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పులిగారి చంద్రశేఖర్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా సోమవారం వికాస్ కళాశాల ఆవరణలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు, కళాశాల సిబ్బంది, మున్నూరు సోమారం గ్రామ నాయకులు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డైరెక్టర్ రాంరెడ్డి, రాష్ట్ర బిసి కమీషన్ మాజీ సభ్యులు శుభ ప్రధ పటేల్, ధారూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులు దేవదాస్, గ్రామ సర్పంచ్ రాజు, మాజీ ఎఎంసీ చైర్మన్ రాములు, నాయకులు దివాకర్ రెడ్డి, గోవర్ధన్, కుమార్, కృష్ణంరాజు, అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి, రామచందర్, నర్సింహులు, వరలక్ష్మి తదితరులు హాజరయ్యారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు.

# ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న దోమ మండల కాంగ్రెస్ నాయకులు, మోత్కూర్ గ్రామ పెద్దలు





**దోమ జూన్ 08 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని దర్గా సదారంగ్ షా హుస్సేని రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు తేది...07/06/2026 ఆదివారం గంధం, 08/06/2026 సోమవారం దీపారాధన,మరియు అన్నదాన కార్యక్రమాలు,జరిగాయి. ఈ ఉర్సు ఉత్సవ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్,వికారాబాద్ జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,దోమ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లీం సోదరులు దర్గా చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం చేపట్టేందుకు సహకారం అందించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరియు మండల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతు కుమార్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,అనంత్ రెడ్డి,గూడూరు సర్పంచ్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్,షబ్బీర్,ఎర్ర సారంగి,సర్దార్,కండక్టర్ మల్లయ్య,శంషొద్దీన్,మౌలాలీ,ఖద్దీర్,సలీం గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం భూమిని విచారణ చేసి గ్రామస్తులకు న్యాయం చేస్తాం

- తాసిల్దార్ వెంకటస్వామి



**దౌల్తాబాద్ జూన్, 08(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలం లోని గోకఫాసల్వద్ గ్రామంలో 443సర్వే నంబర్ లో గల 25గుంటల శివాలయం భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కాజేయాలనీ చూశారు. దానికి అనుగుణంగా తహసీల్దార్ వ్యవహారిస్తున్నాడని గ్రామస్తులు పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయంనికి వచ్చి తహసీల్దార్ ను ప్రశ్నించారు. అనంతరం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు న్యాయం చేయాలనీ గ్రామస్తులు తహసీల్దార్ కాళ్ళు మొక్కి మా న్యాయం చేసేవరకు ఇక్కడే కూర్చుంటామని రాత్రి 7గంటల సమయం అయినా ఎమ్మార్వో ను బయటకు రాకుండా అడ్డుకొని మాకు హామీ ఇచ్చే వరకు ఇక్కడ నుండి వెళ్ళమని తెలపడంతో. తాసిల్దార్ వెంకటస్వామి రేపు ఉదయం అనగా మంగళవారం రోజు గ్రామానికి వచ్చి విచారణ చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ ఓల్డ్ విలేజ్‌లో త్రాగునీరులో ప్రెషర్‌తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

త్వరితగతిన సమస్యను పరిష్కరించి స్థానికులకు మంచినీటి సమస్య నుండి ఉపశమనం కలిగించాలి

వాటర్ వర్క్స్ అధికారులకు సూచించిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ ఓల్డ్ విలేజ్ 1వ బ్లాక్ లో (12-1-62 గల్లీ) గత కొన్ని రోజులుగా మంచి నీరు ప్రెషర్ రావడం లేదని స్థానికులు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన తూము శ్రావణ్ కుమార్ ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. చాలా రోజులుగా మంచి నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. వెంటనే వాటర్ వర్క్స్ అధికారులను పిలిపించి ప్రెషర్ రాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రెషర్ సక్రమంగా రావడం కోసం గాంధీ విగ్రహం నుండి వచ్చే లైన్ కు జంక్షన్ ఏర్పాటు చేసినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి స్థానికులకు మంచి నీటి సమస్య నుండి ఉపశమనం కలిగించాలని సూచించారు. శ్రీనివాస్, శశాంక్, వినయ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన

తెలంగాణ చరిత్రలో మరో స్వర్ణ అధ్యాయం

మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎం. రంజిత్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ ట్యాంక్‌బండ్ సమీపంలోని అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో 12 అంతస్తుల అత్యాధునిక అంబేద్కర్ భవన్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేయడం దళిత, బహుజన సమాజానికి అత్యంత సంతోషకరమైన, చారిత్రాత్మకమైన గర్వించదగ్గ పరిణామం అని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం రంజిత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్‌వాదులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఒక భవనానికి శంకుస్థాపన మాత్రమే కాదని, ఇది శతాబ్దాలుగా సామాజిక వివక్షను ఎదుర్కొన్న కోట్లాది మంది అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి వేస్తున్న బలమైన పునాది అని అన్నారు. ఇది కేవలం సిమెంట్, ఇనుము, కాంక్రీటుతో నిర్మించే నిర్మాణం కాదని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, త్యాగాలు, పోరాటాలు, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయ సిద్ధాంతాలకు ప్రతీకగా నిలిచే మహోన్నత సౌధం అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు అందించే జ్ఞాన కేంద్రంగా, సామాజిక న్యాయ ఉద్యమాలకు మార్గదర్శకంగా, దళిత-బహుజన స్వాభిమానానికి చిరునామాగా ఈ అంబేద్కర్ భవన్ రూపుదిద్దుకోవాలని తెలిపారు. దేశం మొత్తం తెలంగాణ వైపు గర్వంగా చూసే విధంగా, ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు దృష్టి సారించే విధంగా, అంబేద్కర్ భావజాలానికి నిలువెత్తు ప్రతిరూపంగా, రాజ్యాంగ స్ఫూర్తికి జీవం పోసే కేంద్రంగా, ఈ భవనం నిర్మాణం జరగాలని మేము ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం కేవలం ఒక నిర్మాణ ప్రాజెక్ట్ కాదు. సామాజిక న్యాయానికి చేసిన వందనం. రాజ్యాంగ విలువలకు ఇచ్చిన గౌరవం. బాబాసాహెబ్ అంబేద్కర్ కలలకు అందించిన రూపమని, అంబేద్కర్ భవన్ అనేది ఒక భవనం కాదు, అది ఒక భావజాలం..అది ఒక కార్యాలయం కాదు... అది సామాజిక న్యాయానికి చిరునామా, అది ఒక నిర్మాణం కాదు... అది కోట్లాది మంది పీడిత ప్రజల స్వాభిమానానికి ప్రతీక అని అన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి, కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మా హృదయపూర్వక రంజిత్ కుమార్ అభినందనలు తెలిపారు.

# రైతు అనుమతి లేకుండా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం, మట్టి తరలిస్తూ,చదును చేస్తున్న కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్



**యాలాల్ జూన్ 8 ప్రజా జ్యోతి :** ఈ రోజు యాలాల మండల కేంద్రంలో మండల తహసిల్దార్ గాయత్రి మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ.. యాలల మండలంలోని దౌలపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 73/4,విస్తీర్ణం 5-0(ఐదు ఎకరాలు,) కాజమియా తండ్రి బాబు మీయా గారికి గత 70 ఏళ్ల క్రితం గత ప్రభుత్వం జీవనోపాధి కోసం ఐదు ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటివరకు కుటుంబ సభ్యులు ఆ భూమిని సాగు చేసుకుని అట్టి భూమి పై ఆధారపడి జీవించడం జరిగింది.ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రైతుకు ఎలాంటి సమాచారం లేకుండా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ఆ యొక్క భూమిలో భూమి చదును చేసి స్కూల్ నిర్మాణం పనులు చేపడుతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ,ఆర్టీవో సందర్శించి ముస్లిం మైనార్టీ పేదరైతుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు.లేనిపక్షంలో కేవీపీఎస్,మైనార్టీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధితుడు కాజమియా, సాయిదాబేగం, మనసుర్,తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

సర్పంచ్ వడ్డే శరణమ్మ శ్రీనివాస్



**బషీరాబాద్ జూన్ 08 ప్రజా జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని కొర్వి చెడ్ (గని) గ్రామ సర్పంచ్ వడ్డే శరణమ్మ శ్రీనివాస్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. గ్రామంలో అవసరమై మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు తాగునీరు ,పరిశుభ్రత, అంతర్గత రహదారులు వీధి దీపాలు తదితర సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజల సహకారంతో కొర్వి చేడ్ గ్రామాన్ని ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి, ఏ ఈ జస్వంత్ కుమార్, మాజీ ఎంపిటిసి ఉలగప్ప, కానిస్టేబుల్ అశోక్, వార్డ్ మెంబర్స్, గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో ఫిర్యాదు సూపర్డెంట్ విజయ్ కుమారి




**బషీరాబాద్ జూన్ 8 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక ఫిర్యాదు అందినట్లు సూపర్డెంట్ విజయ్ కుమారి తెలిపారు. సూపరిండెంట్ తెలిపిన వివరాల ప్రకారం చిన్నగొట్టిగ కుర్దు గ్రామపంచాయతీ కార్యదర్శి అల్లాపూర్ గ్రామపంచాయతీకి బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే బదిలీ అయినప్పటికీ సంబంధిత కార్యదర్శి అల్లాపూర్ గ్రామానికి వెళ్లి విధుల్లో చేరలేదని చిన్న గోట్టిగఖుర్దు గ్రామ సర్పంచ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బదిలీ ఉత్తర్వులను అమలు చేయకుండా కార్యదర్శి వ్యవహరిస్తుండడంతో గ్రామ పరిపాలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అంశంపై ఉన్నత అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుల కోరినట్లు తెలిపారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపించి విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని సూపర్డెంట్ విజయ్ కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ యశ్వంత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటయ్య, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి ఎంపీడీవో జూనియర్ అసిస్టెంట్ చెన్నయ్య, రెవెన్యూ డిపార్ట్మెంట్ జూనియర్ అసిస్టెంట్ కృష్ణ, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలుకుదాం

ప్రపంచ దిగ్గజాలకు విశ్వాసం కలిగేలా "ఫ్యూచర్ సిటీ'
కాలుష్యం లేని మహానగరంగా కొత్తపట్టణం నిర్మిస్తాం..
జిహెచ్ఎంసి డివిజన్ నాయకులతో లక్ష్మారెడ్డి ప్రత్యేక సమావేశం
విపక్షాల గాలి మాటలు నమొద్దు- ప్రభుత్వంపై నమ్మకం ఉంచండి
మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**ఇబ్రహీంపట్నం జూన్ 8 ప్రజాజ్యోతి:** ఫ్యూచర్ సిటీని అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని కారు కూతలు కూసే బీఆర్ఎస్ నేతల మాటలను పట్టించుకోవద్దని, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ మీర్ పేట, నందిహిల్స్, జిల్లెలగూడ, బడంగ్ పేట, నాదర్ గుల్, బాలాపూర్ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మల్లాపూర్ లోని వైఎఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ (ఖీజణూ), స్కిల్ యూనివర్సిటీ భవనాలను ప్రారంభించనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ శ్రేణులను కేఎల్ఆర్ కోరారు. ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలకు నమ్మకం కలిగేలా ఫ్యూచర్ సిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కాలుష్యం లేని మహానగరంగా తీర్చిదిద్దేందుకు గ్రీన్ ఫార్మా, పర్యావరణహితమైన సంస్థలకే అనుమతులు ఇస్తున్నట్లు కిచ్చెన్నగారు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గానికి మైలురాయి కానున్న ఫ్యూచర్ సిటీలో జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏలిమేటి అమరేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ సమ్మర్ శిక్షణా శిబిరం ముగింపు

- విద్యార్థులకు పురస్కారాల ప్రదానం
- తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం



**ఉప్పల్, జూన్ 8 ( ప్రజా జ్యోతి ):** అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామంతపూర్‌లోని వంశరాజ్ సంక్షేమ సంఘంలో గత నెల రోజులుగా నిర్వహించిన సమ్మర్ శిక్షణా శిబిరం ఆదివారం ముగిసింది. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మన్నెమ్మ వంశరాజ్, చైర్మన్ ఇరుగజీవ తిరుపతయ్య వంశరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు కరాటే, స్పోకెన్ ఇంగ్లీష్, యోగా తదితర అంశాల్లో శిక్షణ అందించారు. శిబిరం ముగింపు సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. అలాగే తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించి కుటుంబ విలువలు, మాతాపితల పట్ల గౌరవ భావనను చాటిచెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి మాట్లాడుతూ, పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీతో పాటు ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇరుగజీవ తిరుపతయ్య చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఆచార్య రమేష్ ఆధ్వర్యంలో పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, మురళీగౌడ్, చిటికెల కృష్ణయ్య, రాసని బాలస్వామి, పాయసం గోపాల్, చిన్నకృష్ణ, వెంకటయ్య, చందు, చిటికెల రామకృష్ణ, జి. వీరస్వామి, మల్లేష్, సురేష్, బాలు, నరసింహ పాల్గొన్నారు.

# హెచ్ఏఎల్ టౌన్షిప్‌లో త్రాగునీటి సమస్య

కొలన్ హనుమంత్ రెడ్డి ని కలిసిన హెచ్.ఎ.ల్ యూనియన్ నాయకులు
సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కొలన్ హనుమంత్ రెడ్డి



**బాలానగర్, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ లో గల హెచ్.ఎ.ల్ టౌన్షిప్ లో గత కొన్ని రోజులుగా తీవ్రమైన నీటి ఎద్దటిని ఎదుర్కుంటున్నారు. టౌన్షిప్ లో కార్మికులు, అధికారులు, ట్రైనిస్ నివసిస్తున్నారు. వాటర్ వర్క్స్ వాళ్ళు ఇచ్చే నీటి సరఫరాను తగ్గించటంతో కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజకవర్గం ఐ. ఎన్.టి.యు.సి కర్కనాగరాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కార్మిక నాయకుడు కోలన్ హనుమంత్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి హెచ్.ఎ.ల్ టౌన్షిప్ లో నీటి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మాధవి కి ఫోన్ లో మాట్లాడి సమస్యను వివరించారు. వెంటనే హెచ్.ఎ.ల్ టౌన్షిప్ లో నీటి సప్లై ని పెంచి నీటి సమస్యను పరిష్కరించాలని వారిని ఆదేశించారు. సమస్య పరిష్కారానికై కృషి చేసిన కొలను హనుమంత్ రెడ్డి కి యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మాధవి ని కలిసి సమస్యను వివరించడం వారు సమస్య ను పరిష్కరిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ అయిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు కుతాడికృష్ణా, జాయింట్ సెక్రటరీ వడ్డే నాగార్జున, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రహావీర్ పథకానికి రాపిడో-మోర్త్ భాగస్వామ్యం




**హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) :** రాపిడో, మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్, హైవేస్(మోర్త్) రహావీర్ పథకంపై దేశ వ్యాప్తంగా అవగాహన పెంచేందుకు భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు రాపిడో కో ఫౌండర్ అరవింద్ సంక సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నితిన్ గాడ్కరి, మోర్త్ సెక్రటరీ, అడిషనల్ సెక్రటరీలు మరియు అరవింద్ సంక సమక్షంలో ప్రారంభించచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 4 లక్షల మందికి పైగా రాపిడో కెప్టెన్లు ఏకకాలంలో 'రహావీర్ ప్రతిజ్ఞ' స్వీకరించి గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన తొలి గంట(గోల్డెన్ అవర్)లో బాధితులకు సకాలంలో సహాయం అందించేలా ప్రజలను ప్రోత్సహించడమే రహావీర్ పథకం లక్ష్యం అని తెలిపారు. రహావీర్ పథకంపై అవగాహన కోసం రాపిడో తన టెక్నాలజీ ప్లాట్‌ఫారమ్ 400కు పైగా నగరాల్లోని కెప్టెన్ నెట్‌వర్క్‌ను వినియోగించి ఇన్-యాప్ ఎడ్యుకేషన్, సోషల్ మీడియా ప్రచారాలు, కెప్టెన్ అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనుందని తెలిపారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

- విద్యుత్ ఏడిఈ, ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



**చేవెళ్ల, జూన్ 8 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణ కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏడీఈ సాయినాథ్‌ను కలిసి పట్టణం, గ్రామాల్లో తరచూ ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ పార్థసింహారెడ్డికి కూడా మరో వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రాలను స్వీకరించిన అధికారులు సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు అనంతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, దేవుని శర్వలింగం, పత్తి సత్యనారాయణ, పీసరి శ్రీకాంత్ రెడ్డి, అల్లాడ అభిషేక్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, బాల్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జయసింహ రెడ్డి, పాగా వెంకటేష్, శివకుమార్, అడ్వకేట్ శ్రీనివాస్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శివకుమార్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అంగరెల్లి రాజు, రమేష్, జై సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
డిసిపి సి.శిరీష రాఘవేంద్ర
ఎస్ బి పల్లిలో సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ





**కొత్తూర్ జూన్ 08 (ప్రజా జ్యోతి)** గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిసిపి సి.శిరీష రాఘవేంద్ర అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యచరణలో భాగంగా సోమవారం కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి లో సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభకు ముఖ్యఅతిథిగా డిసిపి సి.శిరీష రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి శిరీష రాఘవేంద్ర మాట్లాడుతూ..నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె అన్నారు.గ్రామాల్లో చోరీలు జరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు.బంధువుల ఇళ్లకు, శుభకార్యాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. వాహనాలు నడిపేవారు రోడ్డు నిబంధనలు పాటించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నరసయ్య, డిప్యూటీ తాసిల్దార్ జంగయ్య, ఉప సర్పంచ్ గణేష్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఫ్రెండ్స్ పవర్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సయ్యద్ అలీమ్



**కొత్తూర్ జూన్ 08 (ప్రజా జ్యోతి)** మండలంలోని గూడూరు గ్రామంలో యువత సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఫ్రెండ్స్ పవర్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సయ్యద్ అలీమ్,ఉపాధ్యక్షుడిగా శేరి శ్యామ్ రావు,ప్రధాన కార్యదర్శిగా మంగలి వెంకటేష్, కోశాధికారిగా కుమ్మరి బాలరాజ్, సభ్యులుగా బ్యాగరి సత్తయ్య, సిహెచ్ జగన్,పి రత్నం,ఏ సుధాకర్ రెడ్డి,బి అశోక్,కే కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి సేవా కార్యక్రమాలు, క్రీడా పోటీలు సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శ సంఘంగా ప్రిన్సిపల్ యూత్ అసోసియేషన్ తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వారు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా నూతన కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ప్రజావాణికి 121 ఫిర్యాదులు

ఫిర్యాదులకు సత్వర పరిష్కారం కల్పించాలి
జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి





**ఇబ్రహీంపట్నం జూన్ 8 ప్రజాజ్యోతి:** రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 121 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్షించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 27 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించిన 94 దరఖాస్తులు అందగా, మొత్తం 121 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంత రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వార్డు సభలతో ప్రజల వద్దకే పాలన

**కొత్తూర్ జూన్ 08 (ప్రజా జ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా కొత్తూరు పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం 8,9,10 ప్రత్యేక వార్డు సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బాలాజీ మాట్లాడుతూ..ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని,వార్డు స్థాయిలోనే పరిష్కార చర్యలు చేపట్టడం, ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం,ప్రజల భాగస్వామ్యంతో మున్సిపల్ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడమే ఈ వార్డు సభల ప్రధాన ఉద్దేశ్యమని మున్సిపల్ కమిషనర్ బాలాజీ తెలిపారు.ప్రతి ఇంటి వద్ద చెత్తను తడి చెత్త,పొడి చెత్త,శానిటరీ చెత్త,ప్రత్యేక సంరక్షణ చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని మున్సిపల్ కమిషనర్ బాలాజీ సూచించారు.భూగర్భ జలాలను పరిరక్షించేందుకు ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల పూడికతీత, మురుగు కాలువల శుభ్రత, వర్షపు నీటి పారుదల వ్యవస్థల నిర్వహణ, నీటి నిల్వలు ఏర్పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.దోమల వ్యాప్తి నివారణకు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ బాలాజీ సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి దీప్తి మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సురక్షితమైన తాగునీటి వినియోగం అవసరమని ఆమె తెలిపారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ గౌడ్, నాయకులు దేవేందర్ ముదిరాజ్, జగన్,నాగరాజు చారి, చిల్కామారి నరసింహ,సుమన్, మున్సిపల్ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,వైద్య సిబ్బంది,ఆర్పీలు, అంగన్వాడి సిబ్బంది,ఆశా వర్కర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుక నగర్ మల్లికార్జున కాలనీలో (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ) హిందూ సమ్మేళన నిర్వహణ



**ఉప్పల్, జూన్ 8,( ప్రజా జ్యోతి ):** చిల్కానగర్ మల్లికార్జున్ నగర్ కాలనీ, మల్లన్న బస్తి లో ఆదివారం (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగిందిహిందూ సమ్మేళన నిర్వహణ సమితి మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షులు చింతపట్ల బ్రహ్మచారి, చిల్కానగర్ శాఖ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ సంగి స్వామి యాదవ్, సబ్బాని సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా వెల్దాడ రాఘవేంద్ర శర్మ ముఖ్య వక్తగా వడ్లూరి ఆంజనేయ రాజు పాల్గొనడం జరిగింది దేశభక్తితో పాటు దైవభక్తి సనాతన ధర్మం యొక్క విశిష్టతను హిందువుల ఐక్యత గురించి ఆధ్యాత్మిక భావాలను పెంచుకొని సమాజం యొక్క శ్రేయస్సు కోసమో పని చేయాలని హిందూ సమాజం చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భరతనాట్యం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది, మల్లికార్జున్ నగర్ కాలనీ మల్లన్న బస్తీ, చిల్కానగర్ నాయకులు కార్యకర్తలు అందరి సహాయ సహకారాలతోటి విజయవంతం చేయడం జరిగింది. కార్యక్రమం అనంతరము అల్పాహార వితరణ జరిగింది.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై సీఎం వ్యాఖ్యలు సరికావు

– బీజేపీ జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణగౌడ్

**చేవెళ్ల, జూన్ 8 (ప్రజాజ్యోతి):**



కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బీజేపీ జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణగౌడ్ విమర్శించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి ఒకే సిద్ధాంతం, ఒకే పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ ప్రజా జీవితంలో మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందిన కిషన్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ముఖ్యమంత్రి హోదాకు తగదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందించిన నిధులు, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కిషన్‌రెడ్డి ప్రజల ముందుంచారని గుర్తుచేశారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలపై తీవ్ర విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే పార్టీ నేతలతో రాజకీయ రాజీలు చేసుకుంటోందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ నాయకులపై విమర్శలు చేస్తోందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు, రైతులకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగ యువతకు ప్రకటించిన వాగ్దానాలు, మహిళల సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రాజకీయ ప్రయోజనాల కోసం కిషన్‌రెడ్డి వంటి నిబద్ధత కలిగిన నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్--బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో ప్రజలే సమాధానం చెబుతారని గౌండ్ల కృష్ణగౌడ్ పేర్కొన్నారు.

## కేశవరంలో డ్వాక్రా మహిళా సంఘాల రుణాల్లో అక్రమాలు నిగ్గు తేల్చాలి

వార్డు సభల్లో మహిళల ఆగ్రహం

విచారణకు ఆదేశించిన కమిషనర్ వెంకటగోపాల్



**శామీర్ పేట్, జూన్ 08,(ప్రజాజ్యోతి)** కేశవరంలో డ్వాక్రా మహిళా సంఘంలో రుణాల్లో అక్రమాలు జరుగుతున్నాయని వార్డు సమావేశంలో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం 20, 24 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభలు తీవ్ర ఉత్కంఠ రేపాయి. స్థానిక కౌన్సిలర్లు కొంపల్లి మాధవి భూమేష్ గౌడ్, బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డుల్లోని పలు ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుండగా, డ్వాక్రా మహిళా సంఘాల వ్యవహారం ఒక్కసారిగా తీవ్ర దుమారం రేపింది. డ్వాక్రా ?మహిళా సంఘాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని, గతంలో రాజీనామా చేసిన వివోఏ ఇప్పటి వరకు రికార్డులను ఎందుకు సమర్పించలేదని డ్వాక్రా మహిళా సంఘాల ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు అప్పగించకపోవడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆరోపిస్తూ, మహిళలంతా ఒక్కసారిగా సీసీ యాదగిరిని చుట్టుముట్టి నిలదీశారు. ఈ విషయమై గతంలోనే ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా అధికారుల నుండి ఎందుకు చర్యలు లేవని ధ్వజమెత్తారు. అక్రమాలపై ఉన్నత అధికారులు విచారణ పేరుతో ఆఫీస్ చుట్టూ తిప్పుకోవడం తప్ప సమస్య పరిష్కారం కావటం లేదని వారు ఆరోపించారు. తక్షణమే రికార్డులను స్వాధీనం చేసుకుని, సదరు వివోఏపై విచారణ జరపాలని మహిళలు భీష్మించుకు కూర్చున్నారు. సభలో ఉద్రిక్తత పెరగడంతో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ వెంటనే స్పందించారు. వివాదాస్పద వివోఏను తక్షణమే విధుల్లోంచి తొలగించాలని, రికార్డులను వెంటనే స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ కచ్చితమైన హామీ ఇవ్వడంతో మహిళా సంఘాల ప్రతినిధులు శాంతించగా, ఆ తర్వాత వార్డు సభ యథావిధిగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాలప్రతినిధులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చేగూరులో ఘనంగా ముగిసిన జబ్లీూా సీజన్-6

విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ మంకాల శ్రీశైలం, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్





**నందిగామ, జూన్ 08(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చేగూర్, గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్వహించిన చేగూర్ జూనియర్ ప్రీమియర్ లీగ్ (జబ్లీూా) సీజన్-6 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో చెన్నై, బెంగళూరు జట్లు తలపడగా మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించింది. అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న కెప్టెన్ వెంకట్ చారి నాయకత్వంలోని బెంగళూరు జట్టు విజేతగా నిలిచి విన్నర్స్ కప్‌తో పాటు రూ.10 వేల నగదు బహుమతిని కైవసం చేసుకుంది. కెప్టెన్ వంశీ సారథ్యంలోని చెన్నై జట్టు రన్నరప్‌గా నిలిచి రూ.5 వేల నగదు బహుమతిని అందుకుంది.టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవంలో గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు యువతకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవులమంద శివశంకర్, వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్, సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, వార్డు సభ్యులు మాన్క సురేష్, కావలి భీమయ్య, మంచనపల్లి భాస్కర్, సోలిపేట శ్రీనివాస్, ఎండి ఖలీద్, పబ్బె ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, పబ్బె రవి, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను అభినందించారు.గ్రామీణ క్రీడా సంస్కృతికి ప్రతీకగా నిలిచిన జబ్లీూా సీజన్-6 విజయవంతంగా ముగియడంతో క్రీడాకారులు, యువతలో ఉత్సాహం నెలకొంది.

## కాకతీయ నగర్ కాలనీ వాసుల నిరసనకు సంఘీభావం

శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టిన కాలనీ వాసులు

సంఘీభావం తెలిపి, నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ యువనేత కంది శ్రవణ్ రెడ్డి






**ఉప్పల్, జూన్ 8 ( ప్రజా జ్యోతి ) :** హబ్సిగూడ డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో శ్రీ చైతన్య కాలేజీని ఏర్పాటు చేయడాన్ని ఆకాలనీ వాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తక్షణమే కాలేజీని మూసివేసిలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఇవాళ ఉదయం కాకతీయ నగర్ వెల్ఫేర్ రెసిడెంట్ అసోసియేషన్ సభ్యులు కాలేజీ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. కాలనీ వాసుల నిరసనకి సంఘీభావం తెలిపిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, హబ్సిగూడ కాంగ్రెస్ నాయకులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా, కాలనీ వాసుల విజ్ఞప్తులను పట్టించుకోకుండా.. ఇక్కడ కాలేజీని ఏర్పాటు చేయడం తగదన్నారు. కాలనీ వాసుల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, రామాలయం చైర్మన్ చింతల బాబురావు, నాయకులు గుండు రాజన్న, జావేద్, సాయి కుమార్, కాకతీయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిగ్రీ కాలేజీకి భూమి, నిధులను కేటాయించండి

**సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్, జూన్ 8 ( ప్రజా జ్యోతి ):**



ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భూమితో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కూడా కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదు గా ఎంఎంసీ కార్యాలయం, 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణాలకు భూమి పూజ తర్వాత జరిగిన సభ వేదికపై వజ్రేష్ యాదవ్,పరమేశ్వర్‌రెడ్డి, రజితా పరమేశ్వర్‌రెడ్డి వినతిపత్రాలను అందచేశారు. ఉప్పల్‌లో డిగ్రీ కళాశాలను ఐదారేళ్ల క్రితమే ఏర్పాటు చేశారన్నారు. కానీ, నేటికి డిగ్రీ కళాశాల పాఠశాల భవనంలోనే నడుస్తుందన్నారు. దీంతో ఉప్పల్ భగాయత్‌లో 5 ఎకరాల స్థలంతో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారు. తక్షణమే స్థల కేటాయింపు, నిధుల కోసం నివేదికను పంపించాలని అధికారులకు ఆదేశించారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

– ఆర్డీవో పార్థసింహారెడ్డి

– ప్రజావాణిలో నాలుగు ఫిర్యాదుల స్వీకరణ



**చేవెళ్ల, జూన్ 9(ప్రజా జ్యోతి):** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి సూచించారు. సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం నాలుగు ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో ఒకటి రెవెన్యూ శాఖకు సంబంధించినది కాగా, మూడు పింఛన్ సమస్యలకు సంబంధించినవిగా అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి వేదికను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ మేరకు మెరుగైన పరిహారం ఇవ్వాలి

మొండి గౌరెల్లి గ్రామసభలో భూ నిర్వాసితుల వినతి

రూ.60 లక్షలు, ప్లాట్ ఇవ్వాలని డిమాండ్

సర్పంచ్ కోలన్ రమాదేవి ఆధ్వర్యంలో గ్రామసభ



**యాచారం, జూన్ 08 (ప్రజాజ్యోతి):** రాబోయే వర్షాకాలం దృష్ట్యా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి అన్నారు. సోమవారం మొండిగౌరెల్లిలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో ప్రత్యేక అధికారి తహసిల్దార్ అయ్యప్ప, సిఐ నందీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా పారిశుద్ధ్య సమస్యలు, తాగునీరు ఇతర మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి దిశగా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం సర్వే నెంబర్లు 19, 68, 127 లలో ప్రభుత్వం సేకరిస్తున్న దాదాపు 660 ఎకరాల పైగా భూముల విషయమై తహసీల్దార్ అయ్యప్పకు వినతి అందజేశారు. గతంలో మార్కెట్ విలువ రూ. 5 లక్షల 63 వేలు ఉన్నప్పుడు..భూ నిర్వాసితులకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డిఓ, తహసిల్దార్ భూ నిర్వాసితులకు ఎకరాకు రూ. 30 లక్షలు ఒక ప్లాటుతో పాటు అదనంగా మరో ప్లాటు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం మార్కెట్ విలువ దాదాపు రూ. 11 లక్షల 20 వేలకు పెరిగినందున, నిర్వాసితులకు ఎకరాకు 60 లక్షల పరిహారంతో పాటు ఒక ప్లాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితుల పరిహార విషయమై స్పందించిన తహసిల్దార్ మాట్లాడుతూ తప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సీఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత ఉన్నతంగా చదువులపై దృష్టి సారించాలని తద్వారా ఉన్నత శిఖరాలను అదిరోహించాలని పేర్కొన్నారు. పిల్లల ప్రవర్తన, మెరుగైన భవిష్యత్తు కోసం నిత్యం తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు, వివిధ విభాగాల అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల జీవితాల్లో మార్పే నిజమైన విజయం

నర్మదా క్రాప్ కేర్ సేవలను కొనియాడిన తిప్పా రెడ్డి



**మొయినాబాద్: జూన్ 08( ప్రజా జ్యోతి)** నాణ్యత, విశ్వసనీయత, నవీనతకు ప్రాధాన్యమిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి నర్మదా క్రాప్ కేర్ కృషి చేస్తున్నదని సంస్థ చైర్మన్ తిప్పా రెడ్డి తెలిపారు. సంస్థ ఆవిర్భావం నుంచి రైతులకు నాణ్యమైన అగ్రో కెమికల్ ఉత్పత్తులు అందిస్తూ వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. సంస్థ విజయాల్లో ఉద్యోగుల అంకితభావంతో పాటు వినియోగదారులు చూపుతున్న విశ్వాసమే ప్రధాన బలమని ఆయన అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించడం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రసాయనాల రంగంలో అగ్రగామి సంస్థగా ఎదగడమే లక్ష్యమని, రైతులతో దీర్ఘకాలిక అనుబంధాన్ని కొనసాగిస్తూ బాధ్యతాయుత వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తామని చెప్పారు. వ్యాపార వృద్ధితో పాటు రైతుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన విజయమని పేర్కొన్నారు.

సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న వినియోగదారులు, వ్యాపార భాగస్వాములు, శ్రేయోభిలాషులందరికీ తిప్పా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వ్యవసాయ రంగానికి తమ వంతు సహకారం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ హెడ్ సుగప్ప, డెవలప్‌మెంట్ హెడ్ కృష్ణ, జనరల్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, ప్రమోషనల్ హెడ్ ఎం. దినేష్ కుమార్ రెడ్డి, ఏరియా సేల్స్ మేనేజర్ (ఏఎస్ఎం) ప్రమోద్ పాల్గొన్నారు.

# 14 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి

**– కలెక్టర్‌కు ఎఫ్‌డీహెచ్ఎస్–104 ఉద్యోగుల వినతి**



**చేవెళ్ల జూన్ 08(ప్రజా జ్యోతి):** 14 నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎఫ్‌డీహెచ్ఎస్–104 ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా 2008లో ప్రారంభమైన ఎఫ్‌డీహెచ్ఎస్–104 వాహన ఆరోగ్య సేవల్లో భాగంగా గత 18 సంవత్సరాలుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం తమను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధి నుంచి ఆయుష్, ప్రభుత్వ మాతా శిశు సంక్షేమ కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు తదితర విభాగాలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. అయితే నాలుగు నెలల ప్రస్తుత వేతనాలతో పాటు, పది నెలల పాత బకాయిలు కలిపి మొత్తం 14 నెలలుగా వేతనాలు అందలేదని తెలిపారు. వేతనాలు లేక ఇంటి అద్దెలు, పిల్లల పాఠశాల ఫీజులు, రుణాల వాయిదాలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఆర్థిక భారంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని, ఉద్యోగాలకు హాజరయ్యేందుకు అవసరమైన రవాణా ఖర్చులు కూడా భరించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన మొత్తం బకాయి వేతనాలను వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలి

రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య లేఖ

ఈమేరకు సోమవారం తన క్యాంపు కార్యాలయం నుంచి మీడియా ప్రకటన విడుదల

డీఎస్సీ నియామకాలతో సంబంధం లేకుండా ఓపీఎస్ వర్తింపజేయాలని డిమాండ్

ప్రభుత్వం సానుకూల దృక్పథంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి

అప్పటి వరకు బాధిత అభ్యర్థులకు అండగా ఉంటామని భరోసా



**శేరిలింగంపల్లి, జూన్ 08 (ప్రజాజ్యోతి):** డీఎస్సీ – 2003 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు బేషరతుగా పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమర య్య. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వానికిప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖలు పంపారు.ప్రభుత్వం వెంటనే స్పందించిన బాధిత అభ్యర్థుల డిమాండ్ నెరవేరే వరకు, వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ఓ మీడియా ప్రకటనలో తెలిపారు. అంతేకాదు డీఎస్సీ-2003 నియామక ప్రక్రియ 01.01.2004కు ముందే ప్రారంభమైనప్పటికీ, పరిపాలనా మరియు విధానపరమైన జాప్యాల కారణంగా పలువురు అభ్యర్థుల నియామకాలు 01.01.2004 తర్వాత పూర్తయ్యాయని గుర్తుచేశారు. అందువల్లే.. దీంతో వారి తప్పేమీ లేకపోయినా, వారిని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ పరిధిలోకి తీసుకువచ్చారన్నారు.ఈ అంశంపై బాధిత ఉపాధ్యాయుల నిరసనలతో ఏకీభవించి రాష్ట్ర హైకోర్టు కూడా వారి వాదనలను సమర్థించి 20003 డీఎస్సీ అభ్యర్థులకు ప్రయోజనాలు కల్పించాలని ఆదేశించినప్పటికీ..ఆ తీర్పును అమలు చేయకుండా ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడం విచారకరమని తనలేఖలో పేర్కొన్నారు. ఇప్పటికైనా న్యా పరమైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ విధానం అమలు చేయాలన్న కోర్టు తీర్పును గౌరవించాలని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల, మానవీయ దృక్పథంతో వ్యవహరించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మహాసముద్ర దినోత్సవం





**శేరిలింగంపల్లి,జూన్ 08 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ పరిరక్షణలో మహా సముద్రాల పాత్ర అత్యంత కీలకమైనదని, సముద్రాలను కాపాడటమంటే మానవాళి భవిష్యత్తును కాపాడటమే అని ఆచార్య ప్రొ. శ్రీనివాస్ అన్నారు. సోమవారం తారా నగర్ లో గల విద్యానికేతన్ మోడల్ హైస్కూల్ నందు ప్రపంచ మహాసముద్ర దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ రామాచారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఎర్త్, ఓషన్ మరియు ఎట్మాస్ఫియర్ సైన్సెస్ విభాగపు ఆచార్యులు పి శ్రీనివాస్ విచ్చేసి ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...మనం నివసించే భూ గ్రహంపై భూమి కేవలం 29% మాత్రమే. భూమి ఉపరితలంలో 71% భాగాన్ని ఆక్రమించిన జలాలు జీవావరణ సమతుల్యతను కాపాడటంలో,వాతావరణ నియంత్రణలో, జీవవైవిధ్య పరిరక్షణలో,మానవ జీవితానికి అవసరమైన వనరులను అందజేయటంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.అని అన్నారు. ఐక్యరాజ్యసమితి వారు ప్రతి సంవత్సరం జూన్ 8న ప్రపంచ మహా సముద్ర దినోత్సవాన్ని ఒక నినాదంతో జరుపుతున్నారు. ఈ సంవత్సరం నినాదం మనకు తెలిసిన ప్రపంచానికి మించి,మన సముద్రంతో కొత్త సంబంధం: పునఃసమీక్షించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సముద్రాల ప్రాముఖ్యతను తెలియజేయడం,సముద్ర పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం మరియు భవిష్యత్తు తరాలకు ఆరోగ్య కరమైన సముద్రాలను అందించేందుకు సమిష్టి చర్యలకు పిలుపునివ్వడమే అని అన్నారు.భూమిపై ఉన్న మహాసముద్రాలు మన జీవనానికి ఎంతో కీలకం.ప్రపంచంలో మనం పీల్చే ఆక్సిజన్ లో గణనీయమైన భాగం సముద్రాల నుండే లభిస్తుంది.అంతేకాకుండా సముద్రాలు వాతావరణ సమతుల్యతను కాపాడుతూ కోట్లాది ప్రజలకు ఆహారము,ఉపాధిని అందిస్తున్నాయి. నీరు లేకపోతే సకల జీవరాసులకు మనుగడ ఉండదు.నీరు అభివృద్ధికి చిహ్నం. ప్రపంచంలోని నాగరికతలు అన్నీ నదీ పరీవాహక ప్రాంతాలలోనే అని అన్నారు.అభివృద్ధి పేరుతో జరుగుతున్న మానవ కార్యకలాపాలు సముద్రాలపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి.అందుచేత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామిక రసాయనాలు, చమురు లీకేజీలు,మురుగునీరు వ్యవసాయ వ్యర్థాలు సముద్ర జీవ వ్యవస్థను నాశనం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది సముద్ర జీవులు (అనేక రకాల చేపలు, పగడపు దిబ్బలు,సముద్ర మొక్కలు, తిమింగలాలు, డాల్ఫిన్లు యితర జీవులకు నష్టము వాటిల్లుతుంది. సముద్ర జీవ వ్యవస్థ దెబ్బతింటే దాని ప్రభావం మానవ జీవనంపై కూడా తీవ్రంగా ఉంటుంది. అందు వలన జీవవైవిధ్య పరిరక్షణకు ప్రాధాన్యత యివ్వాలి.ప్రపంచ దేశాలు 2030 నాటికి కనీసం 30% సముద్ర ప్రాంతాలను సంరక్షించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించాలి.సముద్ర కాలుష్యాన్ని నిరోధించాలి. బీచ్ శుభ్రత కార్యక్రమాలలోపాల్గొనాలి. పర్యావరణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.నీటి వనరులను సంరక్షించాలి. సముద్ర జీవాలను రక్షించే సంస్థలకు మద్దతు యివ్వాలి.సోషల్ మీడియాలో సముద్ర పరిరక్షణా సందేశాలను ప్రచారం చేయడం లాంటి చర్యలు చేపట్టి సముద్రాల పరిరక్షణకు మన వంతు సహాయ సహకారాలు అందించాలి.మనం నిత్యం ఒక సముద్రం ఒక వాతావరణం ఒక భవిష్యత్తు అనే నినాదాన్ని నిత్యము స్మరించుకుంటూ సముద్రాలను కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర రాజేశ్వరరావు ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకం

**ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత, వామపక్ష శక్తులు ఐక్యంగా ముందుకు రావాలి:**

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి**





**శేరిలింగంపల్లి,జూన్ 08 (ప్రజాజ్యోతి):** దేశంలో పెరుగుతున్న అసంతృప్తి, రాజకీయ వ్యవస్థపై ప్రజల్లో నెలకొంటున్న నిరాశను అధిగమించాలంటే కమ్యూనిస్టు, సెక్యులర్, సోషలిస్టు శక్తులు ప్రజలకు విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా ఎదగాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు.కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి చేరవేయడంతో పాటు యువతను ఆకర్షించే పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని సూచించారు.అప్పుడే కమ్యూనిస్టు ఉద్యమ దిగ్గజం చంద్ర రాజేశ్వరరావు బాటలో పయణించినా వారమవుతామని పేర్కొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ దిగ్గజం చంద్ర రాజేశ్వరరావు 112 వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొద్దింకల అవిర్భావం యువత నెటిజెన్స్ ఎటువైపు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సిఆర్ పౌండేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా కె.శ్రీనివాసరెడ్డి, సీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి పి.జె.చంద్రశేఖరరావు, కోశాధికారి వి. చెన్నకేశవరావు, సిఆర్ ఫౌండేషన్ డెయాగ్నస్టిక్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రంజని, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ కల్పనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... భారత వామపక్ష రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు చంద్ర రాజేశ్వరరావు వ్యక్తిగత జీవితం, రాజకీయ జీవితం, ప్రజాసేవలో ఆదర్శప్రాయుడని తెలంగాణ కొనియాడారు.సిఆర్ కేవలం కమ్యూనిస్టు నాయకుడే కాకుండా రాజకీయ నైతికతకు, నిరాడంబర జీవనానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. దేశ రాజకీయ చరిత్రలో కీలక పాత్ర పోషించిన నాయకుడి అనుభవాలు సంపూర్ణంగా పుస్తకరూపంలో అందుబాటులోకి రాకపోవడం ఒక లోటుగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్ నారాయణ మాట్లాడుతూ... దేశ సమైక్యతకు ఎనలేని కృషి చేసిన మహానేత చంద్ర రాజేశ్వరరావు అని కొనియడారు.దేశంలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభం తాత్కాలికం కాదని,యువతలో పెరుగుతున్న అసంతృప్తి,రాజ్యాంగబద్ధ సంస్థలపై నమ్మకం క్షీణించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతాలని హెచ్చరించారు. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల్లో కూడా ఇదే తరహా ప్రజా అసంతృప్తి కనిపించిందని వివరించారు. యువతలో పేరుకుపోతున్న అసంతృపిని ప్రభుత్వం అర్థం చేసుకుని పరిష్కరించకపోతే అది దేశ రాజకీయ,సామాజిక పరిస్థితులను గణనీయంగా ప్రభావితం చేయగలదన్నారు.ఈ సందర్భంగా సన్మానిత వృద్ధాశ్రమ దంపతులు ప్రొఫెసర్ వేణుగోపాల్– డాక్టర్ రంగనాయకి దంపతులు సీ ఆర్ ఫౌండేషన్ కు లక్ష రూపాయలు విరాళం అందజేశారు.వారు ప్రసంగిస్తూ సి ఆర్ ఫౌండేషన్ ఆశ్రమంలో ఉన్నందువల్లనే తాము ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటున్నామని కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిర్మాణ కార్మికుల సమ్మెకు బిల్డర్స్ అసోసియేషన్ మద్దతు

**జూన్ 8 నుంచి 15 వరకు నిర్మాణ పనుల బంద్‌కు పిలుపు**



**అల్వాల్ జూన్ 8: ప్రజా జ్యోతి** నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న ఉద్యమానికి మద్దతుగా వెంకటేశ్వర బిల్డర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. సెంట్రింగ్ మేస్త్రీలు, తాపీ మేస్త్రీలు, ఇతర నిర్మాణ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా జూన్ 8 నుంచి 15వ తేదీ వరకు నిర్మాణ పనులను నిలిపివేయనున్నట్లు అసోసియేషన్ ప్రకటించింది.కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చడం, వారి సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు స్వచ్ఛందంగా పనులను నిలిపివేసి ఉద్యమానికి మద్దతు తెలుపనున్నట్లు వెల్లడించారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, నిర్మాణ రంగానికి చెందిన ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలిచి బంద్‌ను విజయవంతం చేయాలని అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు టి. వెంకటేశ్వర్లు, బి. గోప్ యాదవ్, యల్లారెడ్డి, పాండు ముధావత్, ఎన్. మాల్యాద్రి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, సుబ్బారావు, అంకం రావు, సంతోష్ రెడ్డి, దుర్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కొనడం, అమ్మడం చట్ట విరుద్ధం

**దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు : తహసీల్దార్ గౌతమ్ కుమార్**



**మొయినాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ భూములు, అసైండ్ భూములను కొనడం, అమ్మడం పూర్తిగా చట్ట విరుద్ధమని మొయినాబాద్ తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దళారుల మాటలు నమ్మి ఎలాంటి లావాదేవీలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అజీజ్‌నగర్ గ్రామంలోని సర్వే నంబర్ 176లో ఉన్న 30 ఎకరాల ప్రభుత్వ భూమిని నూతన మార్కెట్ నిర్మాణం కోసం కేటాయించినట్లు తెలిపారు. ఈ భూమి పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉందని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మార్కెట్ ఏర్పాటు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మిగిలిన ప్రభుత్వ భూములను కూడా భవిష్యత్తులో ప్రజా అవసరాలకు అనుగుణంగా వినియోగించనున్నట్లు వెల్లడించారు.
ఇటీవల కొందరు దళారులు ప్రభుత్వ భూములను పట్టా భూములుగా చూపిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి లేదా తప్పుడు సమాచారంతో భూముల విక్రయాలకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూములు కొనుగోలు చేసే ముందు తప్పనిసరిగా రెవెన్యూ శాఖ ద్వారా రికార్డులను పరిశీలించాలని సూచించారు.
ప్రభుత్వ భూములు, అసైండ్ భూములపై ఎలాంటి అక్రమ లావాదేవీలు జరిగినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ స్పష్టం చేశారు. భూముల కొనుగోలు, విక్రయాల విషయంలో అనుమానాలు ఉంటే వెంటనే మండల రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు.
ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, అక్రమ క్రయవిక్రయాలను అరికట్టేందుకు రెవెన్యూ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ పేర్కొన్నారు.

# టీపీసీసీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్‌గా పోలమోని రామకృష్ణ యాదవ్ నియామకం



**యాచారం, జూన్ 08 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్‌గా మండలంలోని అయ్యవారిగూడ గ్రామానికి చెందిన పోలమోని రామకృష్ణ యాదవ్ నియమితులయ్యారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల ప్రకారం టీపీసీసీ అధికార ప్రతినిధుల ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. పొలముని రామకృష్ణ యాదవ్ ను నియమిస్తూ ఈ మేరకు పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సోమ రామ్మోహన్ రెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. తన నియామకానికి ప్రత్యేకంగా కృషి చేసిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి డీసీని కలిసిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**దెబ్బతిన్న రహదారులు, పనిచేయని వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలపై వినతిపత్రం సమర్పణ**



**అల్వాల్, జూన్ 8 ప్రజా జ్యోతి** ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న పలు మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కోసం మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి డీసీ భోగేశ్వర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, సాజిద్, లింగారెడ్డి, మహేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కొత్త చెరువు కట్ట నుంచి సెలెక్ట్ థియేటర్ వైపు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీసీ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నాగిరెడ్డి కాలనీ సమీపంలోని ప్రధాన రహదారి కూడా గుంతలతో నిండిపోయి ప్రమాదాలకు కారణమవుతోందని పేర్కొన్నారు. ఈ రహదారుల మరమ్మతులకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా లోయోలా కళాశాల పరిసర ప్రాంతాలు మరియు రాజీవ్ వీకర్ సెక్షన్ కాలనీలో అనేక వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున వెంటనే వీధి దీపాలను మరమ్మతు చేసి వెలుగులు పునరుద్ధరించాలని అధికారులను కోరారు. ఎంఈఎస్ కాలనీలో నెలకొన్న పారిశుధ్య సమస్యలను కూడా డీసీ దృష్టికి తీసుకువెళ్లారు. చెత్త సకాలంలో తొలగించకపోవడం, డ్రైనేజీ సమస్యలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని పేర్కొంటూ, పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం స్థానిక సంస్థల బాధ్యత అని, ప్రాంత అభివృద్ధి కోసం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సమస్యలపై స్పందించిన డీసీ భోగేశ్వర్ సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. ప్రాంతంలోని సమస్యలు త్వరితగతిన పరిష్కారమై ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజలకు జవాబిదారిగా పని చేయాలి

**– ఎక్సైజ్ శాఖకు సేవ చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలి**



**శేరిలింగంపల్లి, జూన్ 08 (ప్రజాజ్యోతి):** ఎక్సైజ్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 29 మంది ఏఈ ఎస్ లు 92 మంది ఎస్ఐలకు ఎక్సైజ్ శాఖ పై కమిషనర్ ఎక్సైజ్ శాఖ పై ప్రజెంటేషన్.. ఎక్సైజ్ శాఖలో సేవా భావంతో పనిచేస్తూ ప్రజలకు జవాబు దారిగా ఉండాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి హరికిరణ్ అన్నారు.హిమాయత్ సాగర్ బండ్లగూడలో ఉన్న ఎక్సైజ్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 29 మంది ఏఎస్లకు 92 మంది ఎస్ఐలకు సోమవారం ఎక్సైజ్ శాఖ పై కమిషనర్ స్లైడ్స్ ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారు.తొలతగా శిక్షణార్థులతో శిక్షణ లో ఎలాంటి నైపుణ్యాన్ని సాధించారని అడిగి తెలుసుకున్నారు. వారిని ప్రశ్నలు అడిగి, క్విజ్ ను నిర్వహించారు. శిక్షణ పట్ల అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే డిపార్ట్మెంట్ లో ముఖ్యమైనదని కమీషనర్ తెలియజేశారు. ఎక్సైజ్ చట్టాలపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని శిక్షణ అనంతరం ప్రజలకు జవాబిదారిగా పనిచేయాలని అన్నారు. నిత్యం చట్టాలపై ఇతర అంశాలపై తెలుసుకుంటూ ఉద్యోగంలో ముందుకు సాగాలని అప్పుడే డిపార్ట్మెంట్ కు మంచి పేరు వస్తుందని ఆయన పేర్కొన్నారు.శిక్షణలో సాధించిన నైపుణ్యత, నిత్యం పఠనము ద్వారా తెలుసుకున్న విషయాలతో ఉద్యోగంలో విజయాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ పనితీరు పై పూర్తిగా అవగాహన కల్పించిన అనంతరం ఎక్సైజ్ శాఖకి కీలకంగా వ్యవహరిస్తున్న తెలంగాణ బ్రేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ పనితీరు ఎలా ఉంటుంది ఎలా మద్యం అమ్మకాలు జరుగుతాయి అనే విషయంపై పూర్తిగా వారికి కమిషనర్ వివరించారు.
తెలంగాణలో ఏ ఫోర్ షాపులు( మద్యం షాపులు), బార్లు ఎలా పనిచేస్తాయి అనే విషయంపై కూడా కమిషనర్ వివరించారు. ప్రస్తుతం అకాడమీలో ఈనెల 11 తో శిక్షణ పూర్తి చేసు కోనున్నారు.ఏఈఎస్ లకు ఎస్ఐలకు వివిధ జిల్లాల్లో ఫీల్డ్ ట్రైనింగ్ తీసుకోవడానికి వెళ్లనున్నారు.వీరికి స్థానిక జిల్లాలు కాకుండా ఇతర జిల్లాలకు పారదర్శకం గా కౌన్సిలింగ్ నిర్వహించి ఎంపిక చేశారు.కమిషనర్ వెంట ఈ సమావేశంలో ఎక్సైజ్ అకాడమీ సెయింట్ డైరెక్టర్ శశిధర్ రెడ్డి, ఈ ఎస్ అంజి రెడ్డిలు ఉన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 08(ప్రజాజ్యోతి)** మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పలు ఫిర్యాదులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో తెలిపారు. సరూర్నగర్ - 12 టౌన్ ప్లానింగ్ విభాగానికి (4), హయత్ నగర్ సర్కిల్ -14 టౌన్ ప్లానింగ్ విభాగానికి (1), ఎల్బీనగర్ మండలం టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ యూబీడీ విభాగాలకు (34),మొత్తం 39 అర్జీలు వచ్చాయని, వీటిని ఈనెల 15వ తేదీలోపు పరిష్కరిస్తామని,నాగోల్ సర్కిల్-1, ఎల్బీనగర్ సర్కిల్-13 నుండి ఎలాంటి అర్జీలు నమోదు కాలేదని జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో తెలిపారు.

# అంబేద్కర్ నగర్‌లో కమిటీ హాల్ నిర్మాణానికి వినతి

**స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా ఓపెన్ ప్లేస్‌లో కమిటీ హాల్, బోర్ మరమ్మతుల కోసం జీఎచ్ఎంసీకి కో-ఆప్షన్ సభ్యుడు జ్యోతి గౌడ్ వినతి**





**అల్వాల్, జూన్ 8 ( ప్రజా జ్యోతి) :** ఓల్డ్ అల్వాల్‌లోని అంబేద్కర్ నగర్ ప్రాంత ప్రజల సామాజిక, సాంస్కృతిక, విద్యా మరియు సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు అనువైన కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు గొట్టిముక్కుల జ్యోతి గౌడ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ నగర్‌లో ఉన్న ఖాళీ స్థలంలో కమిటీ హాల్ నిర్మించాలని కోరుతూ అల్వాల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ నగర్‌లో ప్రస్తుతం సామాజిక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార కార్యక్రమాలు, విద్యా మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సరైన వేదిక లేదన్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న ఓపెన్ ప్లేస్‌ను సమర్థవంతంగా వినియోగించి కమిటీ హాల్ నిర్మిస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కమిటీ హాల్ నిర్మాణం ద్వారా కాలనీవాసులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు, సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ఒక శాశ్వత వేదిక అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ నగర్‌లో ఉన్న బోర్ సమస్యలను పరిష్కరించేందుకు బోర్ మరమ్మతు పనులు కూడా చేపట్టాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి దృష్ట్యా ఈ ప్రతిపాదనను అధికారులు సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని జ్యోతి గౌడ్ విజ్ఞప్తి చేశారు. కమిటీ హాల్ నిర్మాణం పూర్తయితే అంబేద్కర్ నగర్ ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని, సామాజిక ఐక్యతతో పాటు ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలు కూడా కమిటీ హాల్ నిర్మాణం కోసం చేస్తున్న ఈ ప్రయత్నాన్ని స్వాగతిస్తూ, త్వరలోనే ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు స్పందించి పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.


# వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే: నిశ్శబ్ద లక్షణాల నుంచి స్కార్లెస్ చికిత్స

**డా సుబోధ్ రాజు, డైరెక్టర్ హెచ్ ఓ డి, న్యూరోసర్జరీ ఏఐజి హాస్పిటల్స్ గ్రూప్**



శేరిలింగంపల్లి, జూన్ 08 (ప్రజాజ్యోతి):ప్రతి సంవత్సరం జూన్ 8వ తేదీన నిర్వహించే వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే మనకు ఒక ముఖ్యమైన సందేశం ఇస్తుంది మెదడు కట్టుకు ప్రారంభ గుర్తింపు, సకాలంలో రోగనిర్ధారణ మరియు అధునాతన చికిత్స అత్యంత కీలకం. భారతదేశంలో మెదడు,సెంట్రల్ నెర్వస్ సిస్టమ్ ట్యూమర్ల భారం క్రమంగా పెరుగుతోంది. గ్లోబో కెన్ 2022 అంచనాల ప్రకారం, భారతదేశంలో 32,000కి పైగా కొత్త మెదడు ఒ సీఎన్ఎస్ క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి మరియు సుమారు 28,000 మరణాలు సంభవించాయి. రాబోయే సంవత్సరాల్లో దేశంలో మొత్తం క్యాన్సర్ భారం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల అవగాహన,ప్రత్యేక చికిత్సకు ప్రాప్యత మరింత ముఖ్యం అవుతోంది.మెదడు ట్యూమర్లు అన్ని వయసుల వారినీ ప్రభావితం చేయవచ్చు. అవి సౌమ్య (బెనైన్) లేదా ప్రాణాంతక (మాలిగ్నెంట్) కావచ్చు, నెమ్మదిగా పెరిగేవి లేదా వేగంగా వ్యాపించేవి కావచ్చు. కానీ సౌమ్య ట్యూమర్ కూడా మెదడులోని కీలక ప్రాంతాలపై ఒత్తిడి చేస్తే ప్రమాదకరం కావచ్చు. ప్రధాన సవాలు ప్రారంభ లక్షణాలు తరచుగా స్ట్రెస్, మైగ్రేన్, వయసు సంబంధిత సమస్యలు లేదా జీవనశైలి వల్ల వచ్చే అలసటగా తప్పుగా భావించి విస్మరించబడతాయి.ప్రధాన పురోగతి వంటి స్టీరియోటాక్టిక్ న్యూరో-రేడియోసర్జరీ. ఇది ఎలాంటి కోత లేకుండా,పుర్రె తెరవకుండా, సబ్-మిల్లీమీటర్ ఖచ్చితత్వంతో ట్యూమర్‌పై ఫోకస్డ్ రేడియేషన్ అందిస్తుంది.ఎంపిక చేసుకున్న రోగులకు డే-కేర్ చికిత్స,త్వరగా కోలుకోవడం సాధ్యమవుతుంది.ఈ వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందేశం లక్షణాలను త్వరగా గుర్తించండి, నిపుణుల సలహా తీసుకోండి. ఆధునిక సాంకేతికత మెదడు ట్యూమర్ చికిత్సను సురక్షితం, ఖచ్చితం,తక్కువ బాధాకరంగా చేస్తోంది.

# హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు



అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 08(ప్రజాజ్యోతి) హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటనకు సంబంధించిన కేసు నమోదు అయింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కోహెడ గ్రామానికి చెందిన కల్వంద పూజ(19) కు, వృత్తిరీత్యా డ్రైవర్ అయినా దర్జీ జయంత్(24) తో ఏడాది క్రితం వివాహం జరిగింది. గత వారం రోజులుగా కుటుంబ కలహాలు చోటు చేసుకోవడంతో కల్వంద పూజ కోహెడలోని తన తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పనికి వెళ్తున్నాను అని చెప్పి జయంత్ బయటికి వెళ్ళాడు.అనంతరం నిన్న జయంత్ మొబైల్ ఫోన్ నుండి కుటుంబ సభ్యులకు, పరిచయస్తులకు తాను ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లుగా సూచించే వీడియోలు పంపించడం జరిగింది. ఆ వీడియోలను చూసిన కుటుంబ సభ్యులు తమకు తెలిసిన అన్ని చోట్ల వెతికిన ఆచూకీ లేకపోవడంతో ఆందోళన చ్చెందుతున్నారు. జయంత్ భార్య కల్వంద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని, అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపారు.

# పరిహారం వద్దు 'మా భూములు మాకు కావాలి'





**తాసిల్దార్ కార్యాలయం వద్ద ఫార్మా రైతుల ఆందోళన**
**రైతుల భారీ రాస్తారోకో తహసిల్దార్ కార్యాలయ ముట్టడి**
**సాగర్ రహదారిపై బైఠాయింపు కట్టలు దాటిన ఆగ్రహం**
**అక్రమ భూ సేకరణ నిలిపివేయాలని నినదించిన రైతులు**
**కోటి రూపాయలు ఇచ్చిన భూములు ఇచ్చేది లేదు**
**బలవంతంగా భూములు లాక్కోవడం అత్యంత దుర్మార్గం**
**కోర్టు స్టేను ఉల్లంఘిస్తున్న అధికార యంత్రాంగం**
**న్యాయం జరిగే వరకూ ఆందోళన కొనసాగిస్తాం**

యాచారం, జూన్ 08 (ప్రజాజ్యోతి): హైకోర్టు స్టే ఆర్డర్ ను ఉల్లంఘిస్తూనే ప్రభుత్వ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఫార్మాసిటీ భూసేకరణ వ్యవహారంలో బలవంత భూ సేకరణకు పాల్పడుతున్నారని ఫార్మా భూ బాధిత రైతులు మండిపడ్డారు. సోమవారం ఫార్మా భూభాధిత నాలుగు గ్రామాల రైతులు ఐక్యంగా నడుంబిగించి అధికారుల తీరును వ్యతిరేకిస్తూ తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ఆందోళనకు దిగారు. అక్రమ భూ సేకరణను నిలిపివేయాలని, భూముల్లో అక్రమంగా కొనసాగిస్తున్న పనులు వెంటనే నిలిపివేయాలని, వద్దంటే మాకొద్దు ఫ్యూచర్ సిటీ మాకొద్దు, విషపూరిత ఫార్మాసిటీ మాకొద్దని రైతులంతా గొంతు ఎత్తి నినదించారు. ప్ల కార్డులు ప్రదర్శిస్తూనే అధికారుల ప్రభుత్వం మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ నిరసనగలం విప్పారు. రైతుల సమస్యలను వినడానికి తహసిల్దార్ బయటకి రాకపోవడంతో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దీంతో రైతులు సాగర్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేయడంతో వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. బయటకొచ్చిన తహసిల్దార్ కు రైతులంతా వినతి అందజేశారు. అనంతరం ఫార్మా ఉద్యమ సమన్వయకర్త కవుల సరస్వతి ఇతర రైతులు మాట్లాడారు. రైతుల విద్యుత్తు ఎలా తొలగిస్తారని సంబంధిత అధికారులను అడ్డుకోగా గత ఆర్డిఓ ఇతర అధికారుల ఆదేశాల మేరకే కరెంటు తొలగించామని సమాధానమిచ్చారు. రైతులెవరో తెలుసుకోకుండానే సమాచారం ఇవ్వకుండానే ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఈ క్రమంలో రైతులను వెంటనే ఆదుకోవాలని తొలగించిన కరెంటును పునరుద్ధరించాలని న్యాయస్థానాన్ని గౌరవించాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ దొంగలను కాపాడేందుకే కొమ్ము కాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి స్టేలు వర్తిస్తాయని ఈ ప్రభుత్వానికి స్టే వర్తించదని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతలు రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిందని హామీలను కాంగ్రెస్ విస్మరించిందన్నారు. బెదిరింపులకు పాల్పడుతూ బలవంతంగా భూములు లాక్కోవాలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాన్ని రక్షించాల్సిన అధికారులే ఇలా చట్టాన్ని ఉల్లంఘించడం సరికాదని, రైతుల భూములను కాపాడుకునే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఫార్మా వ్యతిరేక ఉద్యమ నాయకులు కానముని గణేష్, మైపాల్ రెడ్డి, అచ్చిరెడ్డి, కొండల్ రెడ్డి, లింగం, శ్రీశైలం, లక్ష్మారెడ్డి తదితరులు నిరసన ఆందోళనను ముందుండి నడిపించగా.. వందలాది మంది రైతులు, మహిళలు పాల్గొని తమ భూములను ఫార్మా సిటీకి ఇచ్చేది లేదంటూ, న్యాయం జరిగే వరకు నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

**– ఈ నెల 10వ తేదీ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**
**పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**



**శేరిలింగంపల్లి,జూన్ 08 (ప్రజాజ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల కారణంగా పెట్రోల్,డీజిల్, వంటగ్యాస్ ధరలు అమాంతం పెరిగి సామాన్య ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చాయి.మరోవైపు బియ్యం, పప్పులు,కూరగాయలు, వంటనూనెలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తూ ప్రజలపై భారాలు మోపడం దారుణమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తీవ్రంగా ఖండిస్తోంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌పై విధిస్తున్న అధిక పన్నులను వెంటనే తగ్గించి ధరలను నియంత్రించాలని,నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది.ఈ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని ప్రజలు,కార్మికులు, యువత, మహిళలు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు.ప్రజల జీవన వ్యయాన్ని పెంచుతున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు. కే చందు యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి. కే వెంకటస్వామి సిపిఐ జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# యారన్.. యాతన..

## సిరిసిల్లలో కాకుండా వేములవాడలో నూలు డిపో!



**రాజన్న సిరిసిల్ల :** కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆగమవుతున్నది. బతుకమ్మ చీరలను బంద్ పెట్టిన ప్రభుత్వం, ఇప్పుడు నూలు అందించడంలోనూ నిర్లక్ష్యం చూపుతున్నది. వస్త్ర పరిశ్రమకు కేంద్రమైన సిరిసిల్లలో కాకుండా.. వేములవాడలో టెస్కో ఆధ్వర్యంలో యారన్ డిపో (నూలు బ్యాంక్) ఏర్పాటు చేయడంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదు. యారన్ సమయానికి అందివ్వక పోవడంతోపాటు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో వస్త్రోత్పత్తి నిలిచిపోతున్నది. దీంతో వస్త్రోత్పత్తిదారులు, మ్యాక్స్ సొసైటీల నిర్వాహకులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది.దీని ప్రభావం నేతన్నలపై పడి ఉపాధి దెబ్బతింటున్నది.తాజా తెలుగు వార్తలు

### కాంగ్రెస్ హయాంలో అందని యారన్

నేతన్నలున్న సిరిసిల్లలో కాకుండా ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గం వేములవాడలో ప్రభుత్వం యారన్ డిపో ఏర్పాటు చేసింది. మరమగ్గాలు, చేనేత సహకార సంఘాల కోసం పెట్టిన ఈ డిపోను టెస్కో నిర్వహిస్తున్నది. దీన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించడం గమనార్హం. ప్రభుత్వ ఆర్డర్లకు 10 శాతం చెల్లింపుతో, 90శాతం క్రెడిట్‌పై యార న్ అందించడం ఈ డిపో ఉద్దేశం. 90శాతం క్రెడిట్‌ను బిల్లులు విడుదలయ్యాక, వాటిని ఆ బిల్లులో కట్ చేసుకొని, మిగతా బిల్లులను నే తన్నలకు చెల్లించాలి. డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం, సకాలంలో యారన్ ఇవ్వకపోవడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మ్యాక్స్ సొసైటీ నిర్వాహకులు, యజమానులు, ఆసాములు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యారన్ కోసం డీడీలు కట్టి వేచిచూడాల్సి వ స్తున్నదని, రవాణా భారం అదనంగా పడుతున్నదని వాపోతున్నారు. నూలు సాయం సమయానికి అందక, బయట అధిక ధరలు పెట్టలేక ఆర్డర్ల వస్త్రోత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతున్నదంటున్నారు. పెట్టుబడి సైతం లేక ఆసాములకు లబ్ధి చేకూరకుండా పోతున్నదని వి చారం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులు

### నిలిచిన వస్త్రోత్పత్తి

ప్రభుత్వ ఆర్డర్లు ఖరారయ్యాక టెస్కో ఆధ్వర్యంలో నూలు కొనుగోలుకు టెండర్లు పిలుస్తారు. అందులో అవకాశం దక్కించుకున్న సంస్థల ప్రతినిధులు మాత్రమే యారన్ డిపోకు నూలు సరఫరా చేస్తున్నారు. వస్త్రోత్పత్తిదారులు తయారు చేసిన వస్త్రాన్ని టెస్కోకు అందిస్తే, యారన్ 90 శాతం బిల్లును మినహాయించుకొని మిగతా డబ్బులను తిరిగి చెల్లిస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతోపాటు ఇటీవల మళ్లీ ఇందిర మహిళా శక్తి చీరల ఆర్డర్లు ఇచ్చినప్పటికీ యారన్ ఇవ్వకపోవడంతో చీరల తయారీ నిలిచిపోయింది. మే నెలలో ఆర్డర్లు ఇచ్చిన సర్కార్ జూలై 31వరకు గడువు ఇచ్చింది. ఇప్పటివరకు సరిపడా నూలు అందకపోవడంతో వస్త్రోత్పత్తిదారులు, మ్యాక్స్ సొసైటీల నిర్వాహకులు దిక్కులు చూస్తున్నారు. ఇదిలావుండగా యారన్ డిపోలో యారన్ కిలోకు అధికంగా రూ.30 వరకు ధర ఉండటంతో కొందరు యజమానులు ఇతర మార్కెట్లలో కొనుగోలు చేసి వస్త్రోత్పత్తి చేస్తున్నారు. కానీ, చిన్న, మధ్య తరహా ఆసాములు యారన్ అందక చీరల తయారీని చేయలేకపోతున్నారు. నూలు బ్యాంక్ ఏర్పాటు చేసినప్పటికీ సిరిసిల్ల నేతన్నలకు ఎలాంటి ఉపయోగం లేకపోవడంతో యారన్ బ్యాంక్ నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ ఆర్డర్లకే యారన్ డిపో నుంచి నూలు అందించాల్సి ఉన్నా.. అది కూడా అందుబాటులో లేదు. బహిరంగ మార్కెట్‌లో యారన్ రేటు అమాంతం పెరుగడం, యారన్ డిపో నుంచి నూలు అందకపోవడంతో వస్త్రోత్పత్తి ముందుకు సాగడం లేదు.

### కేసీఆర్ హయాంలో సిరులఖిల్లాగా..

కేసీఆర్ పాలనలో అప్పటి చేనేత, జౌళిశాఖ మంత్రి కేటీఆర్ కృషితో సిరిసిల్ల సిరులఖిల్లాగా మారింది. ఎన్నో సంక్షేమ పథకాలు, రుణాలు, చేతినిండా పనితో నేతన్నలకు భరోసా దొరికింది. ప్రభుత్వ ఆర్డ ర్లు, బతుకమ్మ చీరల తయారీతో వస్త్ర పరిశ్రమ కళకళలాడింది. బతుకమ్మ చీరలకు సైతం నేతకార్మికులకు 10శాతం యారన్ సబ్సిడీని అందించింది. కార్మికుడు నేసిన ప్రతిమీటర్ బట్టకూ రూ.1.42 పైసలు అందించి అండగా నిలిచింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారింది. ప్రభుత్వం నేతన్నలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. వచ్చీ రాగానే కేటీఆర్‌పై అక్కసుతో ప్రభుత్వ ఆర్డర్లు, బతుకమ్మ చీరల తయారీని నిలిపివేసింది. ఏడాదిన్నరపాటు పనులు లేక తీవ్ర ఇబ్బందుల్లో పరిశ్రమ సంక్షోభంలో చిక్కింది. ఆర్థిక ఇబ్బందులు, చేతినిండాపనులు లేకపోవడంతో సుమారు 15 మంది నేతకార్మికులు సైతం ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కార్మిక సంఘాల నాయకులు ఒత్తిడి, నేతల ఆందోళనలతో ప్రభుత్వం అనివార్యంగా అరకొర ఆర్డర్లు ఇచ్చింది. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్లు అందించింది. రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో ప్రభుత్వ ఆర్డర్లకు నూలు సాయం అందించేందుకు 2024 నవంబర్‌లో వేములవాడలో తెలంగాణ రాష్ట్ర చేనేత, మరమగ్గాల పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ (టెస్కో) ఆధ్వర్యంలో యారన్ డిపోను సైతం ఏర్పాటు చేసింది. ఏడాది గడిచిందో లేదో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇచ్చిన ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసింది. కమీషన్లకు కక్కుర్తిపడి టెండర్ల ద్వారా వస్త్రాల సేకరణ చేసేందుకు మొగ్గుచూపింది. ఇటీవలే మళ్లీ రెండో విడత ఇందిరా మహిళ శక్తి చీరల తయారీ ఆర్డర్లను ఇచ్చింది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇచ్చిన ఆర్డర్లకు యారన్ డిపో నుంచి నూలు అందక, చీరల తయారీ సందిగ్ధంలో పడింది. మొదటి విడత అందించిన చీరల తయారీ ఈ ఏడాది జూలై 31 వరకు పూర్తి చేయాల్సి ఉన్నా నూలు సాయం అందక ఉత్పత్తి ముందుకుసాగడం గగనంగా మారింది.

# బీరప్పగడ్డ డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న అధికారులు -- తక్షణ చర్యలు తీసుకోవాలని రాచకొండ శివ కుమార్ డిమాండ్**



**ఉప్పల్, జూన్ 8( ప్రజా జ్యోతి ):** సోమవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీరప్పగడ్డ ప్రాంతంలో నెలకొన్న తీవ్ర పారిశుద్ధ్య సమస్యలపై బీజేపీ నాయకుడు రాచకొండ శివ కుమార్ ఫిర్యాదు చేశారు. బీరప్పగడ్డ డివిజన్‌లో అనేక కాలనీలలో సకాలంలో చెత్త తొలగింపు జరగకపోవడం, వీధుల శుభ్రత లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కొనసాగితే దోమలు, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులు బాధ్యతగా వ్యవహరించి బీరప్పగడ్డ డివిజన్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రతిరోజూ స్వీపింగ్ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాచకొండ శివ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. బీరప్పగడ్డ ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రమైన వాతావరణం కోసం నిరంతరం పోరాడుతాం. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి అని అన్నారు. ప్రజల తరపున చేసిన ఈ ఫిర్యాదుపై అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో లక్ష్మీనారాయణ , దిగంబర్,దత్తా, కార్తిక్ రాజ్, కాలనీ పెద్దలు, యువకులు మరియు స్థానిక కాలనీ వాసులు పాల్గొని బీరప్పగడ్డ ప్రాంతంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలపై అధికారులకు వినతిపత్రం సమర్పించి,తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

# గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

**బోయినపల్లి సెంటర్ పాయింట్‌లోని మామిడి తోటలో ఘటన**
**నేపాల్‌కు చెందిన వ్యక్తిగా అనుమానం**



**బోయినపల్లి, జూన్ 8 (ప్రజా జ్యోతి):** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంటర్ పాయింట్, సాగర్ ఎంక్లేవ్ ప్రాంతంలో గల సత్యనారాయణ రెడ్డి మామిడి తోటలో గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపింది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం, చెట్టుకు ఓ వ్యక్తి ఉరివేసుకుని ఉన్నాడని సోమవారం సాయంత్రం పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని గుర్తించారు. అతడి ప్యాంటు జేబులో నేపాల్ దేశానికి చెందిన రెండు కరెన్సీ నోట్లు లభించడంతో, అతను నేపాల్‌కు చెందిన వ్యక్తి అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిసి ఉంటే బోయినపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com